నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం
24 ఏప్రిల్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు




## జనసంద్రంతో
# పోటెత్తిన పొన్నూరు

- అట్టహాసంగా పొన్నూరు వైకాపా అభ్యర్థి అంబటి మురళి నామినేషన్
- కదిలి వచ్చిన జనం
- జనంతో నిండిపోయిన పొన్నూరు పట్టణం

**పొన్నూరు మేజర్ న్యూస్**

పొన్నూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ మంగళవారం నామినేషన్ ర్యాలీ ఘనంగా జరిగింది. పొన్నూరు నియోజకవర్గం పెద్దకాకాని మండలం నంబూరు నుండి పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు కార్యకర్తలు నాయకుల తో కలిసి తక్కెళ్ళపాడు ,పెద్దకాకాని , నారాకోడూరు చేబ్రోలు మంచాల బ్రాహ్మణ కోడూరు అడ్డరోడ్డు మామిడిపల్లి

మిగతా 2వ పేజీలో



## జీవి ఆంజనేయులు
# నామినేషన్‌కు తరలిరండి



**వినుకొండ మేజర్ న్యూస్ :** మాజీ శాసనసభ్యులు , ప్రజా సేవకుడు, జీవీ ఆంజనేయులు విను కొండ అసెంబ్లీ స్థానానికి టిడిపి-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థిగా నేడు బుధవారం ఉదయం 9:00 నామినేషన్ వేయనున్నారు. జీవి నామినేషన్

మిగతా 2వ పేజీలో

# నేడు జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్



**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి నేడు భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నారు. ఆయన ఇప్పటికే రెండు నామినేషన్లు దాఖలు చేశారు. మరో నామినేషన్ భారీ ర్యాలీతో వేలాదిమంది కార్యకర్తలతో నేడు వేయనున్నారు. ఇందుకు ఇప్పటికే నియోజక

మిగతా 2వ పేజీలో




## జీవీ ఆంజనేయులు నామినేషన్‌కు తరలిరండి

(మొదటి పేజీ తరువాయి)

మహోత్స వానికి ప్రజలు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆంజనేయు లు కోరారు. నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్, శివయ్య స్తూపం సెంటర్ మీదగా తాసిల్దార్ కార్యాలయం వద్ద వరకు భారీ ర్యాలీ కొనసాగుతుందన్నారు. నామినేషన్ మహోత్సవ ర్యాలీకి వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి, నూజెండ్ల, వినుకొండ రూరల్, వినుకొండ టౌన్, ఈపూరు, శావల్యాపురం మండలాల్లోని గ్రామాల నుండి టిడిపి- జనసేన- బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## నేడు జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

వర్గంలోని అన్ని గ్రామాలనుండి కార్యకర్తలు తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలో అధిక శాతం వైసీపీని వీడి టిడిపిలోకి చేరుతున్న సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. పార్టీ మారిన కార్యకర్తలు ఎవరికి వారు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.సోమవారం జరిగిన వైసీపీ ర్యాలీని మించి తరలి రావాలని యువకులు,కార్యకర్తలు ఉర్రూతలూగు తున్నారు. ఇప్పటికే బ్రహ్మారెడ్డికి నియోజకవర్గంలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది. ఈనేపధ్యంలో వైసిపి నుండి టీడీపీలో చేరిన ద్వితీయ శ్రేణి నాయకులు సైతం భారీగా జన సమీకరణ చేసేందుకు వారి ప్రయత్నంలో వారు నిమగ్నమయ్యారు. కనుక బ్రహ్మారెడ్డి ర్యాలీకి ఊహకు మించిన జనం రావచ్చని అంచనాలు వేస్తున్నారు.

## జనసంద్రంతో పోటెత్తిన పొన్నూరు

(మొదటి పేజీ తరువాయి)

అడ్డరోడ్డు మునిపల్లె పచ్చులతాడిపర్రు మీదుగా పొన్నూరుకు ర్యాలీ చేరుకున్నారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన ర్యాలీ అట్టహాసంగా వేలాదిమంది కార్యకర్తల నడుమ పొన్నూరు వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పొన్నూరుకు చేరుకున్నారు . అంబటి మురళీకృష్ణ కు గ్రామ గ్రామాన హారతులు పూలమాలలు పూలవర్షంతో స్వాగతం పలికారు. పొన్నూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ. లక్ష్మీ కుమారి నామినేషన్ సోమవారమే దాఖలు చేసిన ఆయన వైసిపి గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్య స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఐలాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమం అభివృద్ధి నినాదంతో ముందుకు వెళ్తామని లో గెలుపు అదే నంటూ దీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పాలన అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. విద్య వైద్యం వ్యవసాయం రంగాలలో సమూల మార్పులు తీసుకురావడం ద్వారా పేదలకు విద్య వైద్యాన్ని అందించడంలోనూ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా సంక్షేమ ఫలాలను నేరుగా పేదలకు ఇంటి వద్దనే అందే విధంగా ఏర్పాటు చేయడంతో పాటు అవ్వా తాతలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి వేయడం ద్వారా అవినీతి మీ అరికట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తిరిగి ఆయన అధికారంలోకి తీసుకు వెళ్లేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో 25 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ధూళిపాళ్ల పొన్నూరు పట్టణానికి చేసింది ఏమీ లేదన్నారు . ఐదేళ్ల పాలనలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పొన్నూరు పట్టణంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేయటం ద్వారా ప్రజలకు మరింత దగ్గరయ్యారని ఆయన పేర్కొన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు అభిమానులు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వని ప్రభుత్వం : నసీర్ విమర్శ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



విశ్రాంత ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వటం లేదు. విశ్రాంత ఉద్యోగులకు వైస్సార్సీపీ ప్రభుత్వంలో బెనిఫిట్స్ అందజేయటం లేదని, అంతే కాకుండా పింఛన్ దారులను కూడా ఇబ్బందులకు గురించేస్తుందని తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. మంగళవారం 3వ డివిజన్ యాదవ బజారులో కొందరు విశ్రాంత ఉద్యోగులు తెదేపా లో చేరటంతో నసీర్, మాజీ శాసన సభ్యులు నంబూరు సుభాని వారికి పచ్చ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైస్సార్సీపీ ప్రభుత్వం లో ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుతో స్వచందంగా పోలీసు ఉద్యోగం నుంచి బయటకు వచ్చినట్టు బట్టా ప్రసాద్ తెలిపారు. అదే విధంగా పాత గుంటూరులో భూములు విలువ అత్యధింగా పెంచారాని, వాటిని నివారిస్తామని నసీర్ తెలిపారు. కార్యక్రమం లో 50 మంది వైసి పి నుంచి తెదేపాలో చేరారు. కార్యక్రమం లో చంద్రశేఖర్, రంగారావు, శ్రీను, నాగరాజు కార్పొరేటర్ యల్లావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నెలవారి వసూళ్లలో వైసీపీ "విడదల"

- పెమ్మసాని విమర్శ
- వచ్చే ఐదేళ్లలో నీటి సమస్య ఉండదు
- పశ్చిమ నియోజకవర్గ పర్యటనలో పెమ్మసాని
- ఇచ్చిన హామీలు నెరవేరుస్తా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

'గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు రాబోయే ఐదేళ్లలో నీటి సమస్య ఉండదు. ఇది పెమ్మసాని హామీ. సాధారణంగా పదేళ్లలో రావాల్సిన వ్యతిరేకతను రజనీ మూడేళ్లలోనే మూట కట్టుకున్నారు. అందుకే నియోజకవర్గం నుంచి పారిపోయి గుంటూరుకు చేరారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు. నగరంలోని పశ్చిమ నియోజకవర్గంలో గల 39 వ డివిజన్లో నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవితో కలిసి పెమ్మసాని మంగళవారం పర్యటించారు. స్థానిక నేతాజీ నగర్, ఉద్యోగ నగర్, క్రాంతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలు స్పందిస్తూ నిత్యం తాగునీరు అందడం లేదని, పారుదల లేని డ్రైనేజీ, మురుగుతో నిండిపోయిన సైడ్ కాలువల వల్ల పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నామని పెమ్మసాని ముందు వాపోయారు. ప్రజా సమస్యలను పూర్తిగా విన్న తర్వాత ఆయన స్పందిస్తూ.. 2014-19



మధ్యన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అందిన నిధుల ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలయ్యాయని, అయితే మధ్యలో అవినీతి అధికారుల, నాయకుల కారణంగా ఆ పనులు అటకెక్కాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను కొందరి అకౌంట్లకు మళ్ళించే ప్రయత్నాలు జరిగాయని, ఎన్నికల తర్వాత పూర్తి వివరాలు బయట పెడతానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గుంటూరులో ప్రస్తుతం పేరుకుపోయిన నీటి సమస్యల పరిష్కారార్థం కొత్తగా నిధులు తేవాల్సిన పనిలేదని, అందుబాటులో ఉన్న సాంకేతికతను, సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోగలిగితే చాలు అన్నారు. రాబోయే 8-10 నెలల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించే అవకాశం ఉందని, ఇది పెమ్మసాని హామీగా చెప్తున్నాను అని ఆయన తెలిపారు. అవినీతి విడదల వైసీపీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థిని రజనీ పై మూడేళ్లకే అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయని, ఆ కారణంతోనే మూడేళ్లకే చిలకలూరి పేట నియోజకవర్గం విడిచిపెట్టి గుంటూరుకు చేరుకున్నారని పెమ్మసాని తెలిపారు. కేబుల్ టీవీ, గ్రానైట్, రేషన్, అక్రమ కట్టడాలు, మున్సిపల్ షాపు కాంప్లెక్స్ లు ఇలా కనపడ్డ ప్రతి రంగం నుంచి నెల నెలా లక్షలకు లక్షలు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అలా సంపాదించిన అవినీతి సొమ్ము తో ఫ్లెక్సీలు, వేయించి రాజకీయాలు చేయాలనే ఆలోచనతో ఆ నాయకు రాలు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

**30 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఆంధ్ర రాష్ట్రం - పిడుగురాళ్ల మాధవి**

రాష్ట్రంలో జరుగుతున్న అసమర్ధ పాలన వలన ఆంధ్రప్రదేశ్ 30 ఏళ్లు వెనక్కి వెళ్ళింది. ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలే రాజ్యమేలు తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు తమ ఇల్లు ,వాకిళ్లు వదులు కొని పక్క రాష్ట్రాలకు వెళ్లిపోవాల్సిందే. ఈ దుర్మార్గపు పరిస్థితి నుంచి మార్పు తీసుకురావాలి. పరిశ్రమలను తీసుకు వచ్చి, ఉద్యోగావకాశాలను కల్పిం చాలి. ఆయా అభివృద్ధి, సంక్షేమాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఓటు వన్ సైడ్ గా వేయాలని కోరుతున్నాను. ఈ పర్యటనలో టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, ముస్లిం నాయకులు సయ్యద్ ముజీబ్, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, 42వ డివిజన్ కార్పొరేటర్ వేములపల్లి శ్రీనివాసరావు(బుజ్జి), 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ రుస్తుంబాబు అలాగే స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన అంతానికి తొలిఅడుగు పడింది

**ప్రజలు వైసీపీ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారు**
**నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపిన పెమ్మసాని చంద్రశేఖర్**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఐదేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను అంతం చేసేందుకు వేలాదిమంది ప్రజలు తొలి అడుగువేస్తూ కదం తొక్కటం శుభపరిణామమని గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి కూటమి టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు రాజకీయ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో సోమవారం జరిగిన కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, అసెంబ్లీ పశ్చిమ, తూర్పు అభ్యర్థులు గల్లా మాధవి, నసీర్ అహ్మద్ ల నామినేషన్ కార్యక్రమం విజయవంతం అయిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అభ్యర్థులు పెమ్మసాని



చంద్రశేఖర్, గల్లా మాధవిలకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గపు పాలనపై ప్రజల్లో ఎంతటి ఆగ్రహావేశాలు నెలకొన్నాయో నామినేషన్ కార్యక్రమం ద్వారా తేటతెల్లమైందన్నారు. వైసీపీ పాలనను ప్రజలు ఇక భరించే స్థితిలో లేరంటూ పేర్కొన్నారు. ఇక అతికొద్ది రోజుల్లోనే రాష్ట్ర రాజకీయాల్లో నవశఖం ప్రారంభమవుతుందని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి మాట్లాడుతూ ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తమకు మద్దతు తెలిపేందుకు తమ వెంట నడుస్తూ ఆశీస్సులు అందచేసిన ప్రజలకు తన జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. రాజకీయాల్లో అవినీతిని , అక్రమ సంపాదనకు అరికట్టాల్సిన అవసరముందన్నారు. ఇందుకు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థులకు ఆశీస్సులు అందించాలని మాధవి కోరారు. కార్యక్రమంలో ఉగ్గిరాల సీతారామయ్య, నిమ్మల శేషయ్య, తాళ్ళ వెంకటేష్, ముజీబ్, దారం అనిత, శ్రీరామ్ ప్రసాద్, రుస్తుం బాబు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాలికి వదిలేసిన పదివేల ఇళ్లు : పెమ్మసాని ఫైర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 25వ డివిజన్లోని పలువురు వైసిపి నాయకులు గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు, నియోజకవర్గ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి గారి ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ రాజధానిలో 80 శాతం పూర్తయిన ఇళ్లను జగన్ గాలికి వదిలేసారు. మరో 10-20 శాతం పూర్తి చేసి ఉంటే పదివేల మందికి నివాసం దొరికి ఉండేది. నేటి సమాజంలో ఒక సామాన్య గృహిణికి ఉండే ఒకే ఒక్క కల సొంతిల్లు, అలాంటి కలలను ఈ జగన్ పదివేల మందికి దూరం చేశారు. గుంటూరు చుట్టుపక్కల అంతా నది పారుతున్నా, గుంటూరు నగరానికి నీళ్లు అందడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్న నిధులపై మాఫియా లాగా పడుతోన్న కొందరు వైసీపీ నాయకులు నగరవాసులకు తాగు నీళ్లను దూరం చేస్తున్నారు. ఆగిన భూగర్భ డ్రైనేజీ పనులపై కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు పూర్తి చేస్తాం. రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకురావడం చేతకాదు గాని, పేదలకు పేదరికం నుంచి విముక్తి . టిడిపి మీటింగ్ లకు వస్తే ఇల్లు ఖాళీ ఖాళీ చేయమని ఎవరో వైసీపీ నాయకులు బెదిరిస్తున్నారట! అదే జరిగితే ఇక్కడ చూస్తూ ఎవరు ఊరుకోరు. న్యాయపరంగా, చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటాం. పిడుగురాళ్ల మాధవి నిజమైన సంక్షేమం మే 13 తర్వాతే లభిస్తుంది. గడిచిన 5 ఏళ్లుగా రాష్ట్రంలో అప్పులు, మైనింగ్, అక్రమ తవ్వకాలు, అవినీతితోనే నిండిపోయింది. మూడు పార్టీలు కలిసి వెళ్తున్న సమయంలో మన బలం 3 రెట్లు ఉండాలి. నోట్లు విసిరితే ఓట్లు కురుస్తాయని వైసిపి భ్రమ పడుతుంది. అది భ్రమేనని మే 13న మీ ఓటు ద్వారా రుజువు చేయాలి.

# తెదేపాలో చేరిన గారపాడు వైకాపా కీలక నేతలు



పెదకూరపాడు మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం కష్టించి పనిచేసిన వారికీ అవమానాలు హేళనలు మాత్రమే మిగిలాయాని పలు పార్టీలు మారిన నాయకులకు మాత్రం స్థానిక ఎమ్మెల్యే శంకరరావు పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చారని, పనుల కాంట్రాక్టులు కట్టబెట్టారని అడుగడుగునా అవమానాలు, చీత్కారాలు తాళలేక వైకాపాకు గుడ్ బై చెబుతున్నట్లు పెదకూరపాడు మండలం గారపాడు గ్రామానికి చెందిన నియోజ కవర్గ సీనియర్ ఎస్సీ సెల్ వైకాపా నాయకుడు వేమవరపు వెంకటేశ్వరవు, మాజీ పార్టీ ప్రెసిడెంట్ పువ్వాడ హనుమం తరావు లు ధ్వజమెత్తారు. మంగళవారం పెదకూరపాడు లో పర్యటించిన మాజీ మంత్రి, సత్తెనపల్లి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, పెదకూరపాడు పార్టీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్, పెదకూరపాడు మండల తెదేపా అధ్యక్షుడు అర్తిమల్ల రమేష్ ఆధ్వర్యంలో వైకాపాను వీడి వారి అనుచరులు నూర్ భాషా మీ రావాలి, నూర్ భాషా సైదులు, జొన్నాదుల సాంబయ్య, నిమ్మగడ్డ పుల్లారావు, నల్లగొండ వెంకట్రావు, మేడ శ్రీనివాసరావు, మిఖిల్, కట్లకుంట తిరుపతిరావు, కుంభ శ్రీనివా సరావు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్ లు నేతలకు టీడీపీ కండువా కప్పి సాధరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. గారపాడులో వైకాపా కీలక నేతలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో వైకాపా ఖాళీ అయినట్లయింది అని భారీ మెజారిటీ తో కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పెదకూరపాడు లో గెలవబోతున్నారని అర్తిమల్ల రమేష్ అన్నారు. గారపాడు నేతలు పెనుముచ్చు రామారావు, మక్కెన సాగర్ బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, ముంతాజ్ తదితర మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో ఎనిమిది నామినేషన్లు దాఖలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి సత్తెనపల్లి నియోజకవర్గంలో మంగళవారం మొత్తం ఎనిమిది నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ తెలిపారు. కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, మంత్రి అంబటి రాంబాబు తరపున నామినేషన్ దాఖలు చేశారు. కాగా స్వతంత్ర అభ్యర్థులుగా సూలం రాజ్యలక్ష్మి, వేణు మాధవరెడ్డి, బొర్రా అప్పారావు, కందుకూరు జకరయ్య, బీఎస్పీ పార్టీ తరఫున పి నవీన్ బాబు జాతీయ జనసేన పార్టీ తరఫున గోదా వెంకటరమణలు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కాగా రాజ్యలక్ష్మి రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప రిటర్నింగ్ అధికారి నామినేషన్ లను స్వీకరించారు.

# సత్తెనపల్లి లో అత్యుత్సాహన్ని ప్రదర్శిస్తున్న పోలీసులు - టిడిపి నేతల ఆరోపణ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లిలో పోలీసులు అత్యుత్సాహన్ని ప్రదర్శిస్తున్నారని, అధికార పార్టీకి ఒక నిబంధన... ప్రతిపక్ష పార్టీలకు ఒక నిబంధన పెడుతున్నారని సత్తెనపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని వెంకట చలపతిరావు ఆరోపించారు. మంగళవారం సత్తెనపల్లి లీగల్ సెల్ ఆద్వర్యంలో ఎన్.టి.ఆర్ భవన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అనుమోలు జయరాం మాట్లాడుతూ... సత్తెనపల్లి పట్టణం, నియోజక వర్గ పరిధిలో పోలీస్ అధికారులు అడుగడుగునా ఎన్నికల నిబంధనలు పాటించకుండా.. ఇంకా అధికార పార్టీ నాయకుల యొక్క కనుసన్నల్లోనే విధులు నిర్వహిస్తున్నారన్నారు. అధికార వై.సి.పి




నాయకులకు ఒక నిబంధన, ప్రతిపక్ష పార్టీలకు ఒక నిబంధన అని ప్రశ్నించారు. సీనియర్ నాయకులు బి.ఎల్ చిన్నయ్య మాట్లాడుతూ... సోమవారం సత్తెనపల్లిలో జరిగిన నామినేషన్ పర్వంలో కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కి ఒక నిబంధన ,అదే రోజు నామినేషన్ దాఖలు చేసిన అంబటి రాంబాబు సతీమణి కీ ఒక నిబంధన... ఇలా చేయటాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామ న్నారు. "కన్నా" వాహ నాన్ని, లావు కృష్ణ దేవరాయలు వాహనాన్ని 100 మీటర్ల దూరం లోనే ఆపిన పోలీసులు, అధికార పార్టీ వారికి ఎలా అవకాశం ఇచ్చా రన్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధి కారులు సత్తెనపల్లిలో యదేచ్ఛగా జరుగుతున్న పోలీసుల నిబంధనలు ఉల్లంఘున పై విచారించి, స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియ జరిగే విధంగా చూడాలని తెలియజేశారు. ఈ సమావేశంలో న్యాయవాదులు దివ్వెల శ్రీనివాసరావు, షేక్ జానీ ఖాజావలి, తవ్వా హరినాథ్ పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా "బొర్రా" నామినేషన్



సత్తెనపల్లి,మేజర్ న్యూస్: సత్తనపల్లి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బుర్ర వెంకట అప్పారావు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. దేవరంపాడు నేతి వెంకన్న స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం తనకు మద్దతుగా నిలిచి వచ్చిన వేలాది మంది అభిమానులతో ర్యాలీగా రాజుపాలెం,ధూళిపాళ్ల,సత్తెనపల్లి పట్టణం చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు.స్థానిక నాయకత్వాన్ని బలపరచాలని, స్వాతంత్ర సమరయోధుడు 54 గోపాలకృష్ణయ్య స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తానన్నారు. మెగాస్టార్ చిరంజీవి అభిమానం తోనే రాజకీయాలకు వచ్చినట్లు చెప్పారు చిరంజీవి అభిమానులు తనకు సహకరించాలని కోరారు. "కన్నా" వైఖరి నచ్చకే.. జనసేన పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించినా ఆ పార్టీ నుంచి సీటు దక్కకపోవడం, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ వైఖరి నచ్చకపోవటం లాంటి కారణాలతో స్వతంత్ర అభ్యర్థిగా బొర్రా వెంకట అప్పారావు ఎన్నికల బరిలో నిలిచారు. కన్నాకు మొదటి నుండి ప్రాధాన్యత ఇచ్చి ఇరు పార్టీల కలయిక కోసం ఆత్మీయ సమావేశాలు నిర్వహించి కూటమి బలోపేతం కోసం కృషి చేశానని, కానీ కన్నా తన పక్కన ఉన్న నాయకులను ప్రలోభాలకు గురి చేసి నన్ను బలహీన పరచాలన్న కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# వైసిపి కంచుకోటలను బద్దలు కొడుతున్న టిడిపి



మాచర్ల మేజర్ న్యూస్ : మాచర్ల నియోజకవర్గం లోని వైసీపీకి కంచుకోటలా ఉన్న పలు గ్రామాలలో టిడిపి పాగా వేస్తుంది.మాచర్ల మండల పరిధిలోని గన్నవరం గ్రామం గతంలో కాంగ్రెస్ తరువాత వైసిపికి కంచుకోటగా ఉంది.ప్రభుత్వ పనితీరుపై విసుకు చెందిన గన్నవరం గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాల వారు వైసీపీని వీడి సోమవారం రాత్రి టిడిపిలో చేరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం రాత్రి గన్నవరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించా రు. గ్రామానికి చేరుకున్న జూలకంటికి మహిళలు పెద్ద ఎత్తున హారతులు పట్టి స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు బ్రహ్మారెడ్డికి జేజేలు పలుకుతూ స్వాగతం పలికారు. గన్నవరం గ్రామంలో బ్రహ్మారెడ్డికి వచ్చిన ఆదరణ చూసి టిడిపి శ్రేణులు సైతం ఆశ్చర్యానికి గరయ్యారు. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ పతనం ఖాయమైనట్లు రాజకీయ విశ్లేషకులు అంచనాకు వస్తున్నారు.ఈ సందర్భంగా గన్నవరం గ్రామస్తులను ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి ఎన్డీఏ ప్రభుత్వం రాగానే నీటి కులాయిలను ఏర్పాటు చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం పంచాయితీ నిధులను ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు ఉపయోగించకుండా పక్కదారి మళ్లించారని ఆరోపించారు. తమ ప్రభుత్వం రాగానే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలైన పంచాయితీ నిధులను సంబంధిత పంచాయతీ సర్పంచ్ చేతుల మీదుగానే అభివృద్ధి పనులు చేపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో దొండేటి రామకృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, తాతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,గాదె ప్రతాపరెడ్డి, భత్తుల సాంబయ్య, వేముల కృష్ణ, ఓర్సు దుర్గారావు, అనంత శ్రీనివాసరావు, బత్తుల రఘురామిరెడ్డి, చిన్న సైదులు, అర్జున్ సాగర్, కుమార్, బడితే మహేష్, రావుల ఆంజనేయులు, ఆవుల రామయ్య, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలో చేరిన గిరి పుత్రులు



వెల్దుర్తి మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం వజ్రాలపాడు పంచాయతీ బొటుకులపాయ తండాకు చెందిన 30 గిరిజన కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# జీవి ఆంజనేయులు నామినేషన్ కు తరలిరండి

వినుకొండ మేజర్ న్యూస్: మాజీ శాసనసభ్యులు , ప్రజా సేవకుడు, జీవీ ఆంజనేయులు వినుకొండ అసెంబ్లీ స్థానానికి టిడిపి-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థిగా నేడు బుధవారం ఉదయం 9:00 నామినేషన్ వేయనున్నారు. జీవి నామినేషన్ మహోత్సవానికి ప్రజలు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆంజనేయులు కోరారు. నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్, శివయ్య స్తూపం సెంటర్ మీదగా తాసిల్దార్



కార్యాలయం వద్ద వరకు భారీ ర్యాలీ కొనసాగుతుందన్నారు. నామినేషన్ మహోత్సవ ర్యాలీకి వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి, నూజెండ్ల, వినుకొండ రూరల్, వినుకొండ టౌన్, ఈపూరు, శావల్యాపురం మండలాల్లోని గ్రామాల నుండి టిడిపి- జనసేన- బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన తహసీల్దార్ ఎస్. రామ్మోహన్ రావు

రెంటచింతల మేజర్ న్యూస్ : మంగళవారం రెంటచింతల, రెంటాల, పశర్లపాడు, జెట్టిపాలెం గ్రామాలలో నున్న పోలింగ్ కేంద్రాలను, రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఆయన ఆఫీసర్లతో కలిసి పరిశీలించి మాట్లాడారు. జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు గతంలో జరిగిన ఎన్నికల సమయంలో ఎక్కడ పోలింగ్ బూత్ల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయో ఆ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. మండల పరిధిలో నున్న 11 గ్రామాలలో మొత్తం 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సరఫరా, ప్లేగు పెట్టుకునే అవకాశం ఉందాలేదా, సరిపడ వెలుతురు, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మౌళిక వసతులు ఏర్పాటు, వృద్ధులకు వికలాంగులకు ర్యాంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో అవసరమైతే పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లను కూడ ఏర్పాటు చేసేందుకు స్థానిక రెవిన్యూ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. తెలంగాణా నుంచి అక్రమంగా మద్యం. నగదు, విలువైన వస్తువులు సరఫరా నిలుపుదల చేయుటకు సత్రశాల ఏపి జెన్కో నాగార్జునసాగర్ టెయిల్పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ముఖద్వారం వద్ద అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్లు పి. సుధాకర్, ఆర్డబ్ల్యూస్ ఆర్ ఐ దాసరి కాంతారావు, విఆర్వోలు, పోలింగ్ బూత్లవల్ అధికారులు, పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లాలో కాయ్ రాజా కాయ్...?




కారంపూడి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లాలో ఈసారి ప్రజలు ఎవరికి పట్టం కడతారో తెలియదు కానీ బెట్టింగులు మాత్రం యమ జోరుగా ఉన్నాయని అంటున్నారు గ్రామాలలోని రచ్చబండ పెద్దలు. పల్నాడు జిల్లాలో ఎవరు గెలుస్తారు అనే దాని పై బెట్టింగులు జోరుగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. వాస్తవంగా ఐపిఎల్ బెట్టింగ్లను తలపిస్తుంది సార్వత్రిక ఎన్నికలు ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గంలో ఈ బెట్టింగ్ ల జోరు ఊపు అందుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఇక్కడ ప్రధానంగా వైసీపీ, టీడీపీ అభ్యర్థుల పై బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి ఈసారి మాచర్ల నియోజకవర్గంలో ప్రజలు పిన్నెల్లిని ఐదవ సారి ఆశీర్వదిస్తారని బెట్టింగులు కడుతుంటే కాదు కాదు మార్పుకోరి టీడీపీ జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి జూలకంటి. బ్రహ్మారెడ్డి విజయం సాధిస్తారని పందెలు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా పల్నాడు జిల్లాలో ఎక్కువ సీట్లు టీడీపీకి వస్తాయంటే కాదు వైసీపీకి వస్తాయి అంటూ 1.4 నిష్పత్తితో బెట్టింగులు జోరు అందుకున్నాయి. మరోపక్క రాష్ట్రంలో మళ్ళీ వైసీపీ పార్టీ నే అధికారంలోకి వస్తుందని 100 నుండి 120 స్థానాలతో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కూడా బెట్టింగులు జరుగుతున్నట్లు తెలుస్తుంది. పల్నాడు జిల్లాలో ప్రజల నాడి అర్థం కాకా రాజకీయ మేధావులు సైతం తలలు పట్టుకుంటుంటే బెట్టింగ్ నిర్వాహకులు మాత్రం మళ్ళీ వైసీపీనే అధికారంలోకి వస్తుందని కొందరు కాదు కూటమే అధికారంలోకి వస్తుందని మరికొందరు పందెల జోరులో కాయ్ రాజా కాయ్ అంటూ బెట్టింగ్ లను జోరుగా నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## డి అంటే డి




వెల్లటూరు మేజర్ న్యూస్ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా ఉన్నాయని నిరూపించిన బొల్లాపల్లి మండలం వెల్లటూరు హై స్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో తమ ప్రతిభను చూపించారు అని వెల్లటూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు 571 మార్కుతో మండల స్థాయిలో మంచి పేరు తీసుకొచ్చుకున్నారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన తహసీల్దార్ ఎస్. రామ్మోహన్ రావు



రెంటచింతల మేజర్ న్యూస్ : మంగళవారం రెంటచింతల, రెంటాల, పశర్లపాడు, జెట్టిపాలెం గ్రామాలలో నున్న పోలింగ్ కేంద్రాలను, రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఆయన ఆఫీసర్లతో కలిసి పరిశీలించి మాట్లాడారు. జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు గతంలో జరిగిన ఎన్నికల సమయంలో ఎక్కడ పోలింగ్ బూత్ల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయో ఆ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. మండల పరిధిలో నున్న 11 గ్రామాలలో మొత్తం 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సరఫరా, ప్లేగు పెట్టుకునే అవకాశం ఉందాలేదా, సరిపడ వెలుతురు, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మౌళిక వసతులు ఏర్పాటు, వృద్ధులకు వికలాంగులకు ర్యాంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో అవసరమైతే పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లను కూడ ఏర్పాటు చేసేందుకు స్థానిక రెవిన్యూ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. తెలంగాణా నుంచి అక్రమంగా మద్యం. నగదు, విలువైన వస్తువులు సరఫరా నిలుపుదల చేయుటకు సత్రశాల ఏపి జెన్కో నాగార్జునసాగర్ టెయిల్పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ముఖద్వారం వద్ద అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్లు పి. సుధాకర్, ఆర్డబ్ల్యూస్ ఆర్ ఐ దాసరి కాంతారావు, విఆర్వోలు, పోలింగ్ బూత్లవల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే తల్లి రాములమ్మ



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని అంకమ్మ నగర్, రేగులమాణ్యం, ఎర్రబాలెం, అంబేద్కర్ కాలనీ, రైల్ పేట, సుబ్బన్నతోట కాలనీలలో వారు మాచర్ల వైఎస్సార్సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి ఎంపి అనిల్ కుమార్ యాదవ్ గెలిపించాలంటూ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి రాములమ్మ, చెల్లెలు జె. నాగమణి పార్టీ నాయకులతో కలిసి చేపట్టిన విస్తృత ఎన్నికల ప్రచారంలో గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కాలనీ ప్రజలు వారికి హారతులతో, పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. రామకృష్ణారెడ్డిని, అధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూజల రామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, జిల్లా జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దేగల మహేష్, సర్పంచ్ పేర్ల చౌడమ్మ, మాజీ జడ్పిటిసి నవ్వులూరి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పల్నాడు జిల్లా ఎస్పీ



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటాల గ్రామంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన రెంటాల, మంచికల్లు, పాలువాయి, జెట్టిపాలెం, తుమ్మూరు కోట, మిట్టగుడిపాడు మొదలగు గ్రామాలను మంగళవారం పల్నాడు జిల్లా ఎస్పీ గరికపాటి బిందు మాధవ్ సందర్శించి అక్కడ పోలింగ్ బూత్ లను పరిశీలించారు. పోలింగ్ బూత్ల దగ్గర టాయిలెట్స్, ప్రహరీ గోడ, కరెంట్, వాటర్, పోలింగ్ బూత్ కు 200 మీటర్ల దూరం వరకు ముగ్గు వేయించాలని అక్కడ పోలీస్ బందోబస్తు ఎంత ఏర్పాటు చేయాలి. మొదలగు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఉపా ధ్యాయులకు, గ్రామాధి కారు లకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ రాబోయే శాసనసభ ఎన్నికల రోజు పోలింగ్ కి వచ్చే పోలింగ్ అధికారులకు ఎలాంటి సమస్యలు లేకుండా, ఓటు హక్కు వినియోగించు కుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉపాధ్యాయులకు, గ్రామ పెద్దలకు, గ్రామ అధికారులకు సూచించారు. పోలింగ్ బూత్ల దగ్గర ఏలాంటి సమస్యలు ఉన్న ముందస్తు కలెక్టర్ దృష్టిలో ఉంచి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. రాబోయే శాసనసభ ఎన్నికల సమయంలో సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, ఎవరైనా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా శాంతియుతంగా ఒకరితో ఒకరు కలిసి మెలిసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల డిఎస్పి పల్లపురాజు, రెంటచింతల ఎస్సై కె.వి నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన 100 మంది విద్యార్థులు, కుటుంబాలు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : ఏప్రిల్ 23వ పట్టణంలోనే ఎల్లారావు కళ్యాణమండపంలో మంగళవారం రోజు వైస్సార్సీపీ విద్యార్థి విభాగం పల్నాడు డివిజన్ ప్రెసిడెంట్ షేక్ ఫిరోజ్ బాబు ఆధ్వర్యంలో... వైసీపీలో చేరికల పార్టీ చేస్తునటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో జాయిన్ అవ్వడానికి 100మంది విద్యార్థులు వారి కుటుంబాలు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వివిధ రకాల పార్టీలకి చెందిన కార్యకర్తలు, నాయకులతో మేము చర్చించాము వారు ఏకీభవించి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పని చేయడానికి సిద్ధం అయ్యారు. వారందరికీ నా ప్రత్యేకమైన ధన్యవాదాలు అని తెలిపారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ గురజాల నియోజకవర్గ రూపురేఖలు మార్చిన ఘనత కాసు మహేష్ రెడ్డి కే చెందుతుందని, అభివృద్ధి చెందిన నియోజకవర్గాల్లో గురజాల నాల్గవ స్థానంలో వుందంటే ఎంతో అతిశయం అయిన విషయం. గురజాల,దాచేపల్లి ని నగర పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేయడంలో కీలక నిర్ణయం తీసుకొన్నారు. ఎంతో వెనుకబడిన పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేసే ఒక మంచి ఉద్దేశంతో పిడుగురాళ్ల పరిధిలో మెడికల్ కాలేజ్ తీసుకువచ్చి త్వరలో పూర్తి చేయబోవుచున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులకు అందిస్తున్నటువంటి పథకలు అలానే ఎమ్మెల్యే కాసు నియోజకవర్గంలో చేస్తునటు వంటి అభివృద్ధి చూసి ఆకర్షితులై ఈరోజు ( ఏఐఎస్ఎఫ్ ) ఆల్ ఇండియా స్టూడెంట్ పెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు షైక్ మీరాజ్ కమిటీ సభ్యులు అందరు ఎమ్మెల్యే కాసు నేతత్వంలో వైసీపీలో చేరారన్నారు. మీరాజ్ మాట్లాడుతూ అమ్మ ఒడి పథకం ద్వారా తల్లులకు ప్రతి ఏటా రూ. 15000 లు అందిస్తున్నారు. అలానే నాడు నేడు ద్వారా స్కూల్స్, కాలేజ్ రూపు రేఖలను మార్చారు. ఫీజు రియంభర్సుమెంట్ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి చెందుతుంది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి గఫార్ ,పల్నాడు హాస్పిటల్ అధినేత చింతలపూడి అశోక్ బాబు ,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు భవనాసి యల్లారావు, మున్సిపల్ చైర్మన్ కొత్త సుబ్బారావు ,శివరాం,షేక్ గౌస్ బాబు సాహెబ్, ఎండి లతీఫ్, ఎండి బాబర్ ,పవన్ రెడ్డి,ఎండి అలీమ్, వార్డు కౌన్సిలర్ షేక్ అబ్దుల్లా, అడ్వకేట్ వెలిశల రామకృష్ణ, పట్టణ యూత్ అధ్యక్షుడు మంద సుదీర్ మరియు వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకోవాలి నిరుద్యోగం పోవాలి..షేక్ జకీరియా



పిడుగురాళ్ల,మేజర్ న్యూస్: ఒక పేద కుటుంబంలో నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో జన్మించి,ఇంజనీరింగ్ విద్యనభ్యసించి పేదలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాలలో అడుగు పెడుతూ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒక మధ్య తరగతి వ్యక్తి షేక్ జకీరియా ఏప్రిల్ 23 న నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా జకీరియా మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలిచి, మే 13 న జరుగు పోలింగ్ రోజు అమూల్యమైన పవిత్రమైన ఓటు వేసి జకీరియాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సత్తెనపల్లి నియోజకవర్గం ప్రజలను కోరారు.ఈ సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గం మేనిఫెస్టోను విడుదల చేశారు.నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ప్రతి ఏట 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించుట, 1000 పడకల ఆసుపత్రి ఏర్పాటు. ప్రతి ఆడ బిడ్డ పెళ్లికి చీర,సారె కింద బంగారపు ఉంగరం లేదా తాళిబొట్టు,డ్వాక్రా గ్రూపు మహిళలకు స్వయం ఉపాధి కోసం 5 నుండి 10 లక్షల రుణం,60 ఏళ్ళు దాటిన వృద్ధులకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి 1,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ, నియోజవర్గంలో గుంతలు లేని రహదారుల నిర్మాణం, సత్తెనపల్లి పిడుగురాళ్ల హైవే పూర్తి చేయడం. నియోజవర్గంలో ప్రతి ఇంటికి నాణ్యమైన సోలార్ విద్యుత్ అందించుట. రైతులకు వ్యవసాయ బోర్లు ఉచితంగా వేయుట , నిరుద్యోగులకు ఉపాధి కల్పించుట, పరిశ్రమలకు 50 శాతం రాయితీ ఇచ్చుట. నిరుద్యోగులకు 5 వేల భృతి అందించుట,అనాథ పిల్లలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించుట. ఒక్కో రైతుకు లక్ష రుణం అందించుట.ఆటోనగర్ ఏర్పాటు చేయుట. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టుట. ప్రతి గ్రామంలో ప్రకృతి వనాలు ఏర్పాటు చేయుట, ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయుటం.దేవాలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించుట. పదో తరగతిలో 500 పైన మార్కులు వచ్చిన వారికి కాలేజీలో ఉచిత సీటు, డయాలసిస్ పేషెంట్లకు నెలకు పదివేలు. నియోజవర్గంలో ఇంటర్, డిగ్రీ కాలేజీల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం. ముస్లిం మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల ఆర్థిక సహాయం. వికలాంగులకు కృత్రిమ కాళ్లు చేతులు అందించుట. ప్రతి ఇంటింటికి స్వచ్ఛమైన కొళాయి నీరు అందించుట. ప్రతి వ్యక్తికి 10 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించుట మేనిఫెస్టో లో హామీ ఇచ్చారు.ఏప్రిల్ 23 న నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. యువత మేలుకోవాలని, యువత రాజకీయాల్లోకి రావాలని, మన పల్లె బ్రతుకులు మారాలని, నిరుద్యోగం పోయి పల్లెటూర్లు ప్రగతి ప్రధాన నడవాలని కోరుకొనుచున్నారు.

# టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు



గురజాల టౌన్, మేజర్ న్యూస్ : .గురజాల మండలం తేలుకుట్ల గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు వైసీపీ పాలన చేత విసుగు చెంది టిడిపి పార్టీ విధి విధానాలు నచ్చి గురజాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో నాగిటండ్ల తిరుపతిరావు,బత్తుల ఏడుకొండలు, తగుళ్ల పెద్ద పిచ్చయ్య పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల



గురజాల టౌన్, మేజర్ న్యూస్ : మండలం లోని దైద, తేలుకుట్ల జంట గ్రామాల పాతపాటేశ్వరి అమ్మ వారి తిరుణాల మంగళ వారం వైభవంగా నిర్వహించారు. సిరిమానోత్సవం మొదటగా తేలుకుట్ల గ్రామంలో మొదలై పలు వీధుల్లో ఊరేగింపు సాగింది. మహిళలు పాల్గొని సిరిమానుకు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కారంపూడి మండలంలో పోలీస్ కవాతు నిర్వహించిన సాయుధ బలగాలు

కారంపూడి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు గురజాల డిఎస్పి పల్లపు రాజు సూచనలతో కారంపూడి సిఐ చిన్న మల్లయ్య, కారంపూడి ఎస్ఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో మండలంలోని చినగార్లపాడు, ఒప్పిచర్ల, వేపకంపల్లి, చింతపల్లి, మిరియాల, లక్ష్మీపురం గ్రామాలలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారంపూడి సి.ఐ, ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల్లో ప్రజలు అధైర్య పడకుండా నిర్భయ



ముగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడానికి ప్రధాన కారణం ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ధైర్యాన్ని నింపేందుకే ఈ కార్యక్రమం నిర్వహించమని ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు తెలిపారు. ప్రజలందరూ ఎన్నికలను ప్రశాంతయు తంగా నిర్వహించేందుకు సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# జగనన్నతోనే సంక్షేమ వెలుగులు





మంగళగిరి,మేజర్ న్యూస్: వైఎస్సార్ సీపీ పాలనలో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని..వివిధ పథకాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించారని మంగళగిరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య అన్నారు.. మంగళగిరి పట్టణ పరిధిలోని 2 వ వార్డు లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్సార్ సీపీ నాయకులు మురుగుడు సత్యం,స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లావణ్యకు వార్డు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.సంక్షేమ పథకాలతో తమ జీవితాలు బాగుపడ్డాయని,సొంతింటి కల సాకారమైందని సంతోషం వ్యక్తం చేశారు.మంచి చేసిన నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు..ఈ సందర్భంగా మురుగుడు లావణ్య మాట్లాడుతూ...సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న చంద్రబాబు కు ప్రజలంతా మరోసారి బుద్ధి చెప్పాలని కోరారు.తమ అమూల్యమైన ఓటు ను ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటా...**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చానని తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కలకోటి స్వరూప రాణి,మల్లవరపు సుధారాణి,కొల్లి నరేష్,నసీముల్లా,రంగిశెట్టి పెద్దబ్బాయ్ తదితర నాయకులు పాల్గొన్నారు..

# నేడు జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్



మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ : మాచర్ల నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి నేడు భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నారు. ఆయన ఇప్పటికే రెండు నామినేషన్లు దాఖలు చేశారు. మరో నామినేషన్ భారీ ర్యాలీతో వేలాది మంది కార్యక ర్తలతో నేడు వేయనున్నారు. ఇందుకు ఇప్పటికే నియోజకవ ర్గంలోని అన్ని గ్రామాలనుండి కార్యకర్తలు తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవ ర్గంలో అధిక శాతం వైసీపీని వీడి టిడిపిలోకి చేరుతున్న సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. పార్టీ మారిన కార్యకర్తలు ఎవరికి వారు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. సోమవారం జరిగిన వైసీపీ ర్యాలీని మించి తరలి రావాలని యువకులు, కార్యకర్తలు ఉర్రూతలూగుతున్నారు. ఇప్పటికే బ్రహ్మారెడ్డికి నియోజకవ ర్గంలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది. ఈనేపధ్యంలో వైసిపి నుండి టీడీపీలో చేరిన ద్వితీయ శ్రేణి నాయకులు సైతం భారీగా జన సమీకరణ చేసేందుకు వారి ప్రయత్నంలో వారు నిమగ్నమ య్యారు. కనుక బ్రహ్మారెడ్డి ర్యాలీకి ఊహకు మించిన జనం రావచ్చని అంచనాలు వేస్తున్నారు.

# మేరీ మాత ఇంగ్లీష్ మీడియం టాపర్ గా బాషిణి

తుళ్లూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించిన ఎస్.ఎస్.సి-2023 ఫలితాలలో రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండల కేంద్రంలోని మేరీ మాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని రొంపిచర్ల భాషిణి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిగా నిలిచారు గత 30 సంవత్సరాలుగా మండల కేంద్రంలోని స్కూల్ విద్యార్థిని-విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని మేరీ మాత ఇంగ్లీష్ మీడియం సిస్టర్ జై నట్ తెలిపారు. ఈ సందర్భంగా సిస్టర్ జైనట్ మాట్లాడుతూ అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. రొంపిచర్ల భాషిణి 600 మార్కులకు గాను573మార్కులు సాధించినట్లు తెలిపారు అదే విధంగా పవిత్ర, రేవంత్, అనే విద్యార్థులు573 మార్కులు సాధించినట్లు వివరించారు నూటికి 99 శాతంమందిఉత్తీర్ణులయ్యారని తెలిపారు. రొంపిచర్ల బాషిణి మాట్లాడుతూ తుళ్లూరులోని కిడ్స్ ట్యూషన్ టీచర్ పువ్వాడ పద్మజ వద్ద ప్రైవేట్ క్లాసులకు వెళ్లానని నిరంతరం అభ్యాసనతోఈ ఘనవిజయం సాధించినట్లు తెలిపారు ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ హైకోర్టు న్యాయవాది పువ్వాడ లలిత్ అభినందనలు తెలియజేశారు.ఈ విజయానికి కారణమైన విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు, స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేసారు.



# విట్ యూనివర్సిటీ కి సిఎస్ఆర్




తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి అప్రతిహతంగా కొనసాగుతున్న విట్ యూనివర్సిటీ కి ప్రతిష్టాత్మకమైన సిఎస్ఆర్ అవుట్ స్టాండింగ్ యూనివర్సిటీ ఇన్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు చేజిక్కిచ్చుకుంది విఐటి-ఏపీ విశ్వవిద్యాలయం విఐటి - ఏపి విశ్వవిద్యాలయం మంగళవారం2024 సంవత్సరానికి సంబంధించి ప్రతిష్టాత్మకమైన సిఎస్ఆర్ అవుట్ స్టాండింగ్ యూనివర్సిటీ ఇన్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్‌ను అందుకుంది. భారతదేశంలో 60 సంవత్సరాలకు పైగా ప్రచురణ రంగంలో ఉన్న కాంపిటీషన్ సక్సెస్ రివ్యూ(. సి యెస్ ఆర్ ) విద్యాపరమైన నైపుణ్యం మరియు సమగ్ర అభివృద్ధికి విఐటి - ఏపి విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు అందించటం జరిగింది. ఈ అవార్డు ను అందుకున్న సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్‌ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ 2024 సంవత్సరానికి గాను సిఎస్ఆర్ అవుట్ స్టాండింగ్ యూనివర్సిటీ ఇన్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం మాకు ఎంతో గౌరవంగా ఉందని అన్నారు. ఈ అవార్డు మా అధ్యాపకులు, సిబ్బంది, రిసెర్చ్ స్కాలర్స్ మరియు విద్యార్థుల అకడమిక్ ఎక్సలెన్స్ మరియు సామాజిక పురోగతి పట్ల అచంచలమైన అంకితభావానికి నిదర్శనామని తెలియచేసారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించటానికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ అవార్డు విశ్వవిద్యాలయం విద్య మరియు పరిశోధన యొక్క ప్రమాణాలను మరింత పెంచడానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని అన్నారు.

# ఓటు వేద్దాం...ఓటు వేయిద్దాం




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని లెట్స్ ఓట్ గుంటూరు చాప్టర్ ప్రతినిధులు కోరారు. ఓటు పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం చుట్టుకుంట వాకింగ్ ట్రాక్, రైతు బజార్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చాప్టర్ ప్రతినిధులు ప్లకార్డులు చేత పట్టుకొని "ఓటు వేద్దాం... ఓటు వేయిద్దాం..." అంటూ నినాదాలు చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రాను రాను ఓటింగ్ శాతం తగ్గిపోతుందని... అధిక శాతం మంది ఓటర్లు ఓటింగ్ కు దూరంగా ఉండటం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం మనుగడకు ఓటు హక్కు వినియోగం ఎంతో కీలకమని సూచించారు.

# నసీర్ కు ఆర్యవైశ్యులు వినతిపత్రం అందజేత



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము దేవాదాయ శాఖ నుంచి విముక్తి కలిగించాలని ఆర్యవైశ్యులు గుంటూరు తూర్పు నియోజకవర్గం తెదేపా అభ్యర్థి నసీర్ కు వినతి పత్రం అందజేశారు. ఆర్యవైశ్యులకు దేవస్థాన నిర్వహణ బాధ్యతలను అప్ప చెప్పాలని వారు కోరారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్య వైశ్యులకు న్యాయం చేస్తానని. ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తల్లం సత్యనారాయణ శిఖాకొల్లి అభినేష్,సత్యం గుప్తా, అన్నవరపు చక్రధర్, పెసల సురేష్, క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు..

# ప్లాస్టిక్ రహిత నగరానికి ప్రజలు సహకరించాలి... కమీషనర్



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలు, వ్యాపార సంస్థలు 75 మైక్రాన్ ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ పేపర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిల్స్, వినియోగించడం తోపాటు, విక్రయించకూడదని ప్రభుత్వ నిషేధాజ్ఞలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్టు నగర కమిషనర్ నిర్మల్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ సంచులు వినియోగించడం, అమ్మకాలు జరపటం చేసిన వారిపై భారీ జరిమానాలు విధించటం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మార్కెట్‌కు వెళ్లేటప్పుడు ఇంటి నుంచి వస్త్రం, పేపర్, జూట్ లతో తయారు చేసిన సంచులను వెంట తీసుకువెళ్లాలన్నారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులు విక్రయించినా, వినియోగించినా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరంలో నిషేధిత విక్రయిస్తున్న వ్యాపారం సంస్థలపై నగరపాలక సంస్థ, సచివాలయ సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నగర ప్రజలకు వ్యాపార సంస్థల ప్రతినిధులకు సిబ్బంది ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ప్లాస్టిక్ రహిత నగర నగరానికి సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# మంగళగిరి చేనేత గత వైభవానికి కృషి చేస్తా..!

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరిలో చేనేత మగ్గాలను అప్ గ్రేడ్ చేసి, ప్రస్తుతం వెయ్యిలోపు ఉన్న మగ్గాలను 5వేలకు చేర్చుతామని, మంగళగిరి చేనేతకు గతవైభవం తెస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. తొలుత మంగళగిరికి చెందిన చేనేత ప్రముఖుడు జంజనం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. టౌన్ షిప్ వాసులతో లోకేష్ మాట్లాడుతూ... చీరాల, ధర్మవరంలలో చేనేతలు తమ మగ్గాలను అప్ గ్రేడ్ చేసుకుని తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్నారు. మంగళగిరిలో మాత్రం గతంలో 20వేలు ఉన్న మగ్గాలు ఇప్పుడు వెయ్యిలోపు తగ్గిపోయాయి. యువతరం ఈ వృత్తిలోకి రాకపోవడమే గాక పవర్ లూమ్స్ నుంచి చేనేతకు గట్టిపోటీ ఉంది. చేనేత మగ్గాల అప్ గ్రేడ్ చేసి, మార్కెటింగ్ సౌకర్యం మెరుగుపర్చడానికి తాము ప్రయోగాత్మకంగా వీవర్స్ శాలను ఏర్పాటుచేశాం. ఈ మోడల్ ను అమలుచేయడం ద్వారా చేనేతలను ప్రోత్సహించి 5వేల మగ్గాలకు చేర్చి, వారి ఆర్థిక స్థిగతులను మార్చాలన్నదే నా లక్ష్యం అని లోకేష్ అన్నారు.

**పన్నులభారం తప్ప వసతులు లేవు**

ప్రజలపై పన్నుల భారం మోపడానికే మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ ఏర్పాటు చేశారు తప్ప.. మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ కంటే ఇక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని నారా లోకేష్ పేర్కొన్నారు. తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక యూనిట్ బేస్డ్ అభివృద్ధికి చర్యలు చేపడతాం. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, ఆరోగ్యకేంద్రాలు, పార్క్ లు ఏర్పాటుచేస్తాం. తర్వాత జోనల్ వారీగా పెద్ద పెద్ద పార్క్ లు ఏర్పాటుచేస్తాం. 20 ఏళ్లకు సరిపడా దామాషా ప్రకారం భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ఈటీటీ ప్లాంట్ ల ద్వారా శుద్ధిచేసి చేసి వదులుతాం. కృష్ణానది నుంచి పైప్ లైన్ ఏర్పాటుచేసి కుళాయిల ద్వారా అపార్ట్ మెంట్ వాసులతో సహా ప్రతి ఇంటికీ పైప్ లైన్ ద్వారా తాగునీరు అందిస్తా మన్నారు



**గోల్డ్ సెజ్ ఏర్పాటు చేస్తా..**

మంగళగిరిలో స్వర్ణకార వృత్తిపై అనేకమంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దక్షిణాదిలోనే అతిపెద్ద గోల్డ్ సెజ్ ఏర్పాటుచేసి మంగళగిరిని గోల్డ్ హబ్ గా రూపొందిస్తాం. డిజైన్, ప్రొడక్షన్, టెస్టింగ్ వంటి సౌకర్యాలతో పాటు ల్యాబ్ డైమండ్స్ తయారీని ప్రోత్సహిస్తాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తాం. క్రిటికల్ ఇన్ ఫ్రా, సోషల్ ఇన్ ఫ్రాలను అభివృద్ధి చేస్తాం. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లనిర్మాణం చేపడతాం, తాడిపత్రి మోడల్ లో పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకుంటాం. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి మంగళగిరిని ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని లోకేష్ చెప్పారు.

**లోకేష్ దృష్టికి టౌన్ షిప్ వాసుల సమస్యలు**

ఈ సందర్భంగా కొండపనేని టౌన్ షిప్ వాసులు పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. మంగళగిరిలో చేనేతలకు మార్కెటింగ్ మద్దతుతోపాటు రాయితీపై ముడిసరుకును అందజేయాలి. దళితులకు గత ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధరించాలి. పేద, మధ్య తరగతి విదేశీ విద్యాభ్యాసానికి బ్యాంకులు 11శాతం వడ్డీవసూలు చేస్తున్నాయి. ఇది మోయ లేని భారంగా ఉంది. గతంలో మాదిరిగా విదేశీ విద్య పథకాన్ని అమలుచేయాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఫ్రీ సెట్లు పెంచి పేదవిద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వాసు పత్రులను అభివృద్ధి చేయాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... మంగళగిరిలో చేనేతల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడతాం. ఎస్సీలకు గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. అంబేద్కర్ విదేశీ విద్యను పునరుద్ధరించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు బాసటగా నిలుస్తాం. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో మెరిట్ కోటా పెంపుదలకు చర్యలు తీసుకుంటాం. మంగళగిరి ప్రజలను తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రాబోయే ప్రజాప్రభుత్వంతో పోరాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 ఫలితాలలో జైన్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



గుంటూరు,మేజర్ న్యూస్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో జైన్ హై స్కూల్ విజయభేరి మ్రోగించిందని జైన్ హై స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్ను హర్షం వ్యక్తం చేశారు సోమవారం విడుదలైన ఎస్ ఎస్ స్సి ఫలితాలలో జైన్ హై స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించి గుంటూరు నగరంలోనే అగ్ర భాగాన నిలిచారని అన్నారు గత ఏడాది కంటే ఈ ఏడాది అత్యధిక మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి తమ జైన్ హై స్కూల్ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింప చేశారని ఆయన చెప్పారు గుంటూరు నగరంలో అతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అత్యధిక ఫలితాలు సాధించి తమ జైన్ హై స్కూల్ అగ్ర భాగాన నిలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు ఇంతటి అపూర్వమైన విజయానికి కారణమైనటువంటి విద్యార్థులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ఆయన అభినందించారు రానున్న కాలంలో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలోనే నెంబర్ వన్ గా నిలుస్తామని మొహమ్మద్ మున్ను ధీమా వ్యక్తం చేశారు స్కూల్ ఫస్ట్ గా %౦౧% రఫీ 586మార్కులు సాధించగ 550 కి పైగా మార్కులు 13 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు 30 మంది విద్యార్థులు సాధించి చరిత్ర సృష్టించారని ఆయన చెప్పారు ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు అనంతరం విద్యార్థులు జైన్ హై స్కూల్ ఆవరణలో బాణాసంచా పేల్చి తమ ఆనందోత్సవాలను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ప్రిన్సిపల్ పి కనకదుర్గ ఇంకా ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

గుంటూరు, మేజర్ న్యూస్ : స్థానిక గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇజ్రాయిల్ పేట లోని బొర్రా నాగేశ్వరరావు మున్సిపల్ హైస్కూల్ చెందిన షేక్ ఫాతిమా తబసుమ్ పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు 582 మార్కులు సాధించి గుంటూరు నగరంలోని ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల లోనే అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థిగా ప్రథమ స్థానంలో నిలిచిందని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జిలాని భాష తెలియజేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఫాతిమా తండ్రి సుభాని హొటల్లో వంట సహాయకులుగా పనిచేస్తున్నారని ఇలాంటి మట్టిలో మాణిక్యాలు అత్యుత్తమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించడం గర్వించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలు



గా అత్యుత్తమ మార్కులతో ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధిలో విరాజిల్లుతుందని పేర్కొన్నారు. మొత్తం 84 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు కు హాజరు కాగా 65 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మొత్తం 77% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని వెల్లడించారు. 500 మార్కులకు పైగా 8 మంది విద్యార్థులు సాధించారు అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని చదువుకు పేదరికం అడ్డు రాదని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిరూపించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా నాడు నేడు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్య, ఐ.ఎఫ్.పి ప్యానెల్స్ ద్వారా ప్రత్యక్షంగా సైన్స్ గణితం సోషల్ వంటి సబ్జెక్టులలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో శిక్షణతో పాటు అవగాహన కల్పించడం జరుగుతుందని అంతేకాకుండా విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక విద్యా బోధన ద్వారా ఇటువంటి మార్కులు సాధించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

# న్యాక్ పర్యటనకు యూనివర్సిటీ సిద్ధం



మంగళగిరి,మేజర్ న్యూస్: న్యాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) పీర్ కమిటీ బుధ, గురు, శుక్ర వారాల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పర్యటించనుంది. విశ్వవిద్యాలయం ప్రస్తుతం ఉన్న న్యాక్ 'ఏ' గ్రేడ్ ను అప్ గ్రేడ్ చేసుకునేందుకు న్యాక్ అసెస్మెంట్ తప్పనిసరి. వర్సిటీ పంపిన సెల్ఫ్ స్టడీ రిపోర్టు ఆధారంగా న్యాక్ కమిటీ వర్సిటీ కి రానుంది.న్యాక్ కమిటీ బృందం విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించనున్నారు. ముందుగా వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వర్సిటీ నివేదికను కమిటీకి తెలియజేస్తారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వర్సిటీ అభివృద్ధిని వివరిస్తారు. అనంతరం ఐ క్యూ ఏ సి వారి నివేదికలను కమిటీకి తెలియజేయనున్నారు. అనంతరం కమిటీ సభ్యులు బృందాలుగా వర్సిటీలోని అన్ని విభాగాలను పరిశీలిస్తారు.షెడ్యూల్ ప్రకార%శీ% వారు ఫార్మసీ, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్,ఆర్ట్స్,క్రీడా కళాశాలలను సందర్శించనున్నారు.అలాగే డాక్టర్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీని సందర్శిస్తారు. వర్సిటీలో బెస్ట్ ప్రాక్టీసెస్ కింద అమలు చేస్తున్న అంశాలను పరిశీలించమన్నారు.న్యాక్ పర్యటనకు సంబంధించి విశ్వవిద్యాలయం 8 ప్రత్యేక కమిటీలను నియమించింది.ఈ కమిటీలకు అధ్యాపకులను సభ్యులుగా చేర్చి న్యాక్ సభ్యులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించింది.ముఖ్యంగా కమిటీ పర్యటనల్లో విభాగాలతనికి,రికార్డుల పరిశీలన,వర్శిటీలో ఉన్న బెస్ట్ ప్రాక్టీస్ ను అధ్యయనం చేస్తారు.ఈ మూడు రోజుల పర్యటనలో అధ్యాపకులతోనూ,వర్సిటీలో చదువుకున్న పూర్వ విద్యార్థులతోనూ,విద్యార్థి, పరిశోధకులతోనూ, అభ్యపకేతర సిబ్బందితోను బృందాలు మాట్లాడనున్నారు.

**వర్సిటీ సిద్ధం...**

బోధన,పరిశోధన,క్రీడా, సాంస్కృతిక రంగాలలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటూ ప్రపంచ స్థాయి కీర్తి ప్రతిష్టలు పొందే విశ్వవిద్యాలయంగా ర్యాంకులు సాధిస్తున్న ఏఎన్ యూ విద్యాసుగంధా లను వెదజల్లుతూ ముందుకు సాగుతుంది.గ్రామీణ విశ్వవిద్యాలయంగా ఏర్పడ్డ ఏఎన్ యూ నేడు విశ్వమంతా వ్యాపించేలా తన విలువైన విద్య పరిశోధన సేవలను అందిస్తుంది.ఇందులో అనేక రకాల కోర్సులతోపాటు వివిధ దేశాల విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అక్కడి అధ్యాపకులతో ఇక్కడ విద్యార్థులకు బోధన,ఇక్కడి అధ్యాపకులతో అక్కడి విద్యార్థులతో పరిశోధన చేయించటం లక్ష్యంగా విద్య పరమైన, పరిశోధన పరమైన ఆలోచనలను పరస్పరం మార్చుకుంటూ అంతర్జాతీయ కీర్తిని గడిస్తోంది.

**న్యాక్ బృందం పర్యటనకు వర్సిటీ ముస్తాబయింది..**

ప్రధాన రహదారి నుంచి దూరవిద్య కేంద్రం వెళ్లే రహదారి, వైస్- ఛాన్సలర్ కార్యాలయం,పరిపాలన భవనానికి వెళ్లే రహదారి, ప్రధాన గ్రంథాలయం, %శ్రీ%పరీక్ష భవన్ నుంచి ఆర్కిటెక్చర్ కళాశాలకు వెళ్లే రహదారులు డివైడర్‌తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వర్సిటీ వాతావరణాన్ని విద్య విషయక అంశాలపైనే దృష్టి కేంద్రీకరించి విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.బాలబాలికల వసతి గృహాల్లో,విద్యార్థుల ఆరోగ్యం కోసం వర్సిటీలో ప్రత్యేకంగా పండించిన కూరగాయలను వసతి గృహాలకు అందజేస్తున్నారు. అలాగే అన్ని వసతి గృహాల్లో కంగన్ వాటర్ ఏర్పాటు చేశారు.విద్యార్థులకు ప్రతి హాస్టల్లో రీడింగ్ రూములను ఏర్పాటు చేశారు.విద్యార్థుల సౌకర్యార్థం 24x7 వైద్య సేవలు,ఇంటర్నెట్ సేవలు, కంప్యూటర్ ల్యాబ్, అందుబాటులో ఉన్నాయి.

**సర్టిఫికెట్లు నేరుగా విద్యార్థుల చెంతకు...**

విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం గతంలో విశ్వవిద్యాలయానికి వచ్చి ఒరిజినల్ డిగ్రీలు ఇతర సర్టిఫికెట్లను పొందే విధానానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ స్వస్తి పలికారు. ఇకపై ప్రతి సర్టిఫికెట్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా విద్యార్థులకు నేరుగా పంపే విధంగా చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో చాలా కోర్సులకు,ఆయా కళాశాలలకు,విద్యార్థుల సర్టిఫికెట్లను పంపుతున్నారు. ఏదైనా సర్టిఫికెట్లో తప్పులు ఉన్న వారు మాత్రమే వర్సిటీకి వస్తున్నారు.

**దూరవిద్య సేవలో విస్తృతం...**

విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్రానికి ప్రత్యేక గుర్తింపు ఉంది.దేశంలో దూరవిద్య కోర్సులను అందిస్తున్న కేంద్రాలలో రెండవ స్థానంలో నిలిచి ఎక్కువ కోర్సులను అందించే కేంద్రంగా ఏఎన్యూ ఎదిగింది.అలాగే ప్రతి ఏడాది రెండు విడతలుగా ప్రవేశాలు కల్పన,పరీక్షలు నిర్వహణ, సకాలంలో ఫలితాలు ఇవ్వడం, విద్యార్థులకు నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందజేయడం వారాంతరపు తరగతులు ఆయా జిల్లా కేంద్రాలలో నిర్వహించటం, విద్యార్థుల కు ప్రాజెక్టులు కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించటం వంటి అంశాలలో దూరవిద్య కేంద్రం ముందుకు సాగుతుంది. అలాగే విద్యార్థి నేరుగా దూరవిద్యకు దరఖాస్తు చేసుకొని సర్టిఫికెట్లను పొందే వీలును కల్పించనుంది. ఇప్పటికే దూర విద్యలో రెండు రకాల ప్రవేశాలను కల్పిస్తున్నారు.అకడమిక్, విధానం, క్యాలెండర్ విధానంలో ప్రవేశాలు కల్పిస్తున్నారు. అదేవిధంగా ఆన్ లైన్ విధానంలో కూడా దూరవిద్య కోర్సులను నిర్వహిస్తున్నారు. దూరవిద్య కేంద్రానికి ప్రత్యేక స్థానం ఉంది. న్యాక్ ర్యాంకు వస్తే దూర విద్యలో సైన్స్ కోర్సులు ఏర్పాటు చేసుకునే వీలు కలుగుతుంది.ఈ క్రమంలో దూర విద్యా కేంద్రాన్ని కూడా ముస్తాబు చేశారు.వర్సిటీలో ప్రధానంగా ఉన్న కూడళ్ళలో జాతీయ నేతల, స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను, విద్యావంతులు, మేధావుల, విగ్రహాలను ఏర్పాటు చేసి విద్యార్థుల ఆలోచన ఆసక్తిని పెంచుతున్నారు.న్యాక్ పర్యటనకు ప్రతి ఒక్కరు సహకారం అందించి వర్సిటీ అభివృద్ధిని తెలియజేయాలని వైస్ ఛాన్సలర్ ఆచార్య పి. రాజశేఖర్ కోరారు.

# వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర బి సి కార్యదర్శిగా తాడిబోయిన వేణు గోపాల్



పెదకాకాని మేజర్ న్యూస్: వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర బి సి సెల్ ప్రధాన కార్యదర్శి గా పెదకాకాని గ్రామానికి చెందిన తాడిబోయిన వేణుగోపాలరావు నియమితులయ్యారు సి ఎం జగన్ ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా పెదకాకాని చెందిన వేణు ను ఈమేరకు అధిష్టానం ఎంపిక చేసింది ఈ సందర్భంగా వేణుగోపాలరావు పొన్నూరు నియోజక వర్గం వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీ ని సోమవారం కలసి పుష్ప గుచ్చాని అందించారు ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు. వేణు గోపాలరావు ను అభినందించిన వారిలో వైసిపి నాయకులు సతీష్ రెడ్డి, నర్సిరెడ్డి, ఎంస్ ఎం యి డైరెక్టర్ బి. విజయ లక్ష్మి తదితరులు ఉన్నారు

# రాజధానిలో శ్రావణ్ కుమార్ సుడిగాలి పర్యటన



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం అమరావతిలోని ఉద్దండరాయిని పాలెం రాయపూడి పెద్దపరిమి గ్రామాలలో తాడికొండ ఉమ్మడి ఓటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు ప్రతి ఇంటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు గత పాలక ప్రభుత్వం చేసిన అరాచకాలపై మండిపడ్డారు అదేవిధంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలకుపిలుపునిచ్చారు అభివృద్ధి,ఉపాధి అవకాశాలుకల్పించకుండా కేవలం సంక్షేమ పథకాల అమలుతోనే పేదరికం పోదని అన్నారు .,బిజెపి,జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో ఇచ్చే ఐదు,పది వేలతో జీవితాలలో మార్పు రాదని,ఉపాధి అవకాశాలు లభించి రోజుకు రూ వెయ్యి,రూ1500లు సంపాదన లభించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు.సంక్షేమ పథకాల అమలుకు టిడిపి వ్యతిరేకం కాదని,సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం టిడిపి లక్ష్యమన్నారు.రైతు దీక్షా శిబిరాల వద్దకు వెళ్లి రైతులను పలుకరించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు ధ నేకుల సుబ్బారావు,, పలువురు టిడిపి నేతలు జనసేన,బిజెపి నాయకులు అమరావతి రైతు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# దుగ్గిరాల మండలంలో ప్రచారాన్ని ప్రారంభించిన వైసిపి పార్టీ ఎమ్మెల్యే మురుగుడు లావణ్య




దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాలమండలంలోని మంచికలపూడి కంఠం రాజు కొండూరు గ్రామాల్లో మంగళవారం నియోజకవర్గ వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య ప్రచారాన్ని ప్రారంభించారు .ముందుగా గ్రామానికి వచ్చిన లావణ్యను మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు. శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. . తదుపరి గ్రామాల్లో డీజేలు డప్పుల నడుమ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగి ప్రచారాన్ని కొనసాగించారు .ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ జగనన్నతోనే సంక్షేమ వెలుగులు ప్రజలందరికీ అందుతాయని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి ముంగిట సేవలు అందించిన ఘనత. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే మరొకసారి జగనన్న ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. తమ అమూల్యమైన ఓటును మంగళగిరి నియోజకవర్గం నుండి లావణ్య కు జిల్లా పార్లమెంటు సభ్యులు కిలారి రోశయ్యకు ఓటు వేసి . గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు కాండ్రు కమల , మండల ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మండల వ్రత దీక్షలు ప్రారంభం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక మారు తీనగర్ మారుతీదేవాలయంలో చైత్రపౌర్ణమి మంగళవారం హనుమాన్ మండల వ్రత దీక్షలు ప్రారంభమయ్యాయి. స్వామి మూలవిరాట్‌కు మాన్యా సపూర్వక ఏకాదశ రుద్రాభి, షేకం, నాగవల్లిదళార్చన నిర్వహించారు. పలువురు భక్తులు మండల వ్రత దీక్షలను స్వీకరిచారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## బీసీలకు టిడిపిలో అత్యధిక ప్రాధాన్యత




తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండిబిసి లకు టిడిపి అధిక ప్రాధాన్యత నిస్తోందని బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అర్థల సదాశివరావు అన్నారు.రాజధాని ప్రాంతం తుళ్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లో మంగళవారం రాత్రి జయహో బిసి సభ జరిగింది. సదాశివరావు మాట్లాడుతూ, టిడిపికి బిసి లు పట్టుకొమ్మలాంటి వారని, ఎన్నికల్లో బిసి లకు అత్యధికంగా సీట్లు కేటాయించిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. బిసి లు ఐక్యతతో పని చేసి టిడిపి ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిసి నాయకులు, గుమ్మా లక్ష్మీనారాయణ షేక్ సుభాని కరుకుమల్లిశీను కొల్లి సాంబశివరావు తెలుగుదేశం చేతి వృత్తి దారులు తదితర బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా వరికుంట రోశయ్య నామినేషన్




పెదకాకాని మేజర్ న్యూస్: పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా జై భారత్ నేషనల్ పార్టీ తరపున పెదకాకాని గ్రామానికి చెందిన వరి పంట రోశయ్య నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గం పేర్కొన్నారు నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు నిజాయితీకి మారుపేరైన జేడీ లక్ష్మీనారాయణ సారధ్యంలో కొనసాగుతున్న జై భారత్ నేషనల్ పార్టీకి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జై భారత నేషనల్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని జయ భారత నేషనల్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత ప్రజలు తీసుకోవాలని కోరారు

# జగనన్న అంటే ఒక నమ్మకం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జగనన్న అంటేనే ఒక నమ్మకం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గం నుంచి టీడీపీ, బీజేపీ, జనసేనల నుంచి మంగళవారం ఒక్క రోజే ఏకంగా 250 కుటుంబాలకుపైగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ లో చేరాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యం లో టీడీపీ నుంచి ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ముఖ్యనాయకులు మాజీ కార్పొరేటర్ ఎస్ కే సైదా ఆధ్వర్యంలో 100 కుటుంబాలు, టీడీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాధవ్ యాదవ్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు, బైరా అజయ్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తర్థం పుచ్చుకున్నారు. శ్యామలానగర్ రెండోలై నులోని మంత్రి విడదల రజిని స్వగృహానికి వీరంతా చేరుకుని పార్టీ కండువా కప్పుకున్నారు. వీరందరినీ మంత్రి విడదల రజిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారందరితో ఆప్యాయంగా మాట్లాడారు. నగరంలోని ఏటీ అగ్రహారం, సాయినగర్, కష్ణనగర్, చుట్టు గుంట, రామిరెడ్డినగర్ తదితర ప్రాంతాల నుంచి ఈ చేరికలు చేరాయి. చంద్ర బాబు కుట్రలను ప్రజలు నమ్మరు ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అనేక కుట్రలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఎవరెన్ని కుట్రలకు పాల్పడినా ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. అధికారంలో ఉండగా చంద్రబాబునాయుడికి ప్రజలు అసలు గుర్తేరారని, ఎన్నికల సమయంలో మాత్రం అడ్డగోలు హామీలు ఇస్తుంటారని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో మేనిఫెస్టోలు ప్రకటించి, వాటిని ఎంత అడ్డగోలుగా అమలుచేయకుండా వదిలేశారో ప్రజలకు తెలుసని చెప్పారు. ఇప్పుడు మళ్లీ దొంగ హామీలు గుప్పించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలకు అన్నీ తెలుసని, వచ్చే ఎన్నికల్లో ఓటుతో మరోసారి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు కోరుకుంటున్నది జగనన్నను మాత్రమే అని చెప్పారు. అందుకే అన్ని పార్టీల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారని పేర్కొన్నారు. మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఏర్పాటవుతుందని చెప్పారు. మేకల మాధవ్ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన ముద్దాడ శ్రీనివాస్, ముద్దాడ సూర్యనారాయణ, శివశంకర్, సూర్యకుమారి, నాగలక్ష్మి తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ కార్పొరేటర్ సైదా ఆధ్వర్యంలో బీజేపీ పట్టణ మాజీ కార్యదర్శి సీహెచ్ ఏడుకొండలుతోపాటు బీజేపీ, టీడీపీకి చెందిన అంజలి, దేవి, లక్ష్మి, హలిమా, రాజియ్య, జీనత్ తదితరులు పార్టీలో చేరారు. బైరా అజయ్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ మైనారిటీ సెల్ సభ్యుడు షేక్ గఫూర్‌తోపాటు ఆ పార్టీకి చెందిన ఎస్.కె.ఖాజావళి, ఎస్‌డీ మొహ్మద్, పి.ఖాన్, ఎస్‌కె రహీమ్, ఎస్‌కే రహమాన్, ఎస్‌కే కాలేషా, ఎస్‌కే ఖాజా, ఎస్‌కే అబ్దుల్లా, హుస్సేన్, హలిన్, సలిన్, జానీ తదితరులు పార్టీలో చేరారు. ఈ చేరికల కార్యక్రమాల్లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో చండీహోమం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా గణపతి, చండీహోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9మంది వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, లక్ష్మీగణపతి, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సిహెచ్. మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల మండలంలో ప్రచారాన్ని ప్రారంభించిన వైసిపి పార్టీ ఎమ్మెల్యే మురుగుడు లావణ్య

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : దుగ్గిరాలమండలంలోని మంచి కలపూడి కంఠం రాజు కొండూరు గ్రామాల్లో మంగళ వారం నియోజకవర్గ వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య ప్రచారాన్ని ప్రారంభించారు .ముందుగా గ్రామానికి వచ్చిన లావణ్యను మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు. శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. . తదుపరి గ్రామాల్లో డీజేలు డప్పుల నడుమ అందరిని ఆప్యా యంగా పలకరిస్తూ ముందుకు సాగి ప్రచారాన్ని కొన సాగించారు .ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ జగనన్నతోనే సంక్షేమ వెలుగులు ప్రజలందరికీ అందుతాయని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి ముంగిట సేవలు అందించిన ఘనత. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే మరొక సారి జగనన్నను రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. తమ అమూల్యమైన ఓటును మంగళగిరి నియోజకవర్గం నుండి లావణ్య కు జిల్లా పార్లమెంటు సభ్యులు కిలారి రోశయ్యకు ఓటు వేసి. గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు కాండ్రు కమల, మండల ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్.వి.ఆర్, జె.సి.లో "ఫ్యూచర్ అఫ్ జెనెరేటివ్ ఏ.ఐ"పై సెమినార్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: కృత్రిమ మేధా (ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఏ .ఐ ) తో అన్ని రంగాల్లో భారీ మార్పులు సంభవిస్తున్నాయని అందుకు అనుగుణంగా విద్యా విధానాన్ని అనుసరిస్తే విద్యా ర్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ ఎక్స్ లెన్స్ కంపినీ సి ఈ ఓ సూర్య కొత్త పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఐ ఐ సి సెల్ ఆద్వర్యంలో నిర్వహి ంచిన "ఫ్యూచర్ అఫ్ జెనెరేటివ్ – ఏ.ఐ" అనే సెమినార్ కు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వివిధ రంగాల పై కృత్రిమ మేధా (ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఏ .ఐ) చూపుతున్న ప్రభావాలను, భవిష్యత్తు లో ఏ ఐ లో వచ్చే మార్పులను వివరిస్తూ అందులోని వివిధ అంశాల పై విద్యార్థులకు వివరించారు. మెరుపు వేగంతో ఏ ఐ కంప్యూటింగ్ దూసుకుపోతోందని భవిష్యత్తులో ఏ ఐ మానవాళిని శాసించే స్థాయికి చేరనుందని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. నిత్యం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యా విధానాన్ని అందుకుంటేనే విద్యార్థు లకు భవిష్యత్తు ఉందని, ఆ దిశగా తమ కళాశాలలో నిపు ణులచే కంపెనీ అవసరాలకు అనుగుణంగా టెక్నాలజీలో శిక్షణ అందించడం ద్వారానే మంచి ఫలితాలు సాధించు కోగలుగుతు న్నామని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అతిధిని కళా శాల ప్రిన్సిపాల్ కొల్లా శ్రీనివాస్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్,డి డైరెక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల సి ఎస్ బి ఎస్ విభాగాధిపతి ఎమ్ వి పి చంద్ర శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

